క్లుప్తంగా

గ్రామసభ వాయిదా

శ్రీశైలంప్రాజెక్ట్: శ్రీశైలం మండల కేంద్రం సున్ని పెంట గ్రామంలో శనివారం నిర్వహించనున్న గ్రామసభ వాయిదా వేసినట్లు సచివాలయ కార్యదర్శి బాలూనాయక్ తెలిపారు. తిరిగి గ్రామసభ నిర్వహించే తేదీని ప్రకటిస్తామన్నారు. వికసిత్ భారత్ కార్యక్రమం యథావిధిగా జరుగుతుందన్నారు.

పైప్‌లైన్ నిర్మాణానికి భూమి పూజ

వెలుగోడు: పట్టణంలోని ద్వారకా నగర్ ప్రజలకు తాగునీటి కష్టాలు తీరనున్నాయి. ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ వేల్పుల జయపాల్ శుక్రవారం ద్వారకా నగర్‌లో పైప్‌లైన్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పైప్‌లైన్ పనులు త్వరలో పూర్తి చేసి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపుతామని సర్పంచ్ తెలిపారు.

పందుల అపహరణ

కొత్తపల్లి: గుర్తుతెలియని వ్యక్తులు పందులను అపహరించిన ఘటన మండలంలోని శివపురం గ్రామంలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన పాముల నరసింహ గ్రామ శివారులో పందులు పెంచుకుంటున్నాడు. గురువారం రాత్రి పందులను షెడ్‌లో ఉంచి నిద్రకు ఉపక్రమించాడు. శుక్రవారం ఉదయం నిద్ర లేవగా సుమారు 49 పందులు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులను ఆశ్రయించాడు.

మహానందిలో భక్తుల సందడి

మహానంది: మహానందిలో శుక్రవారం భక్తుల సందడి నెలకొంది. సెలవురోజు కావడంతో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు ఆలయానికి వచ్చి కామేశ్వరి దేవి, మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని అభిషేకం, కుంకుమార్చన పూజలు చేపట్టారు. గాజులపల్లె రైల్వే స్టేషన్ గ్రామంలో గంగా, గౌరీ సమేత మరకత లింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం పూజలు వైభవంగా జరిగాయి.

ధ్రువపత్రాల పంపిణీ

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న వీరశైవాగమ పాఠశాలలో ప్రవేశం పొంది అర్నెల్ల వీరశైవాగమ కోర్సును పూర్తి చేస్తున్న విద్యార్థులకు ఈఓ డి.పెద్దిరాజు విద్యాభ్యాస ధ్రువీకరణ పత్రాలను శుక్రవారం అందజేశారు.

సారా విక్రయిస్తే చర్యలు

నందికొట్కూరు: నాటు సారా విక్రయిస్తే చర్యలు తప్పవని టౌన్ ఎస్ హుసేన్ బాషా హెచ్చరించారు. శుక్రవారం స్థానిక జీవన్ జ్యోతి స్కూల్ సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. రాము ఆటోలో తరలిస్తున్న 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేల్పనూరు విద్యార్థుల ప్రతిభ

వెలుగోడు: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు హెచ్ఎం రామలింగారెడ్డి తెలిపారు. శుక్రవారం విద్యార్థులకు సర్పంచ్ ముల్లా సర్దార్‌మియా చేతుల మీదుగా బహుమతులు అందజేశామన్నారు. 9వ తరగతి విద్యార్థులు పునీత్, మధుసూదన్‌లకు రూ.2,500 చొప్పున చెక్కులు అందజేశామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు పి.వెంకట్రామిరెడ్డి, బన్నూరు అంకిరెడ్డి, రామమద్దిలేటి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిప్పులవాగుకు 650 క్యూసెక్కుల సాగునీరు



కేసీ కాల్వలో ప్రవహిస్తున్న సాగునీరు

జూపాడుబంగ్లా: లాకిన్స్‌లా నుంచి నిప్పులవాగుకు 650 క్యూసెక్కుల సాగునీటిని సరఫరా చేస్తున్నట్లు కేసీ కాల్వ ఏఈ శ్రీనివాసనాయక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం మూడు మోటార్ల నుంచి 785 క్యూసెక్కుల నీటిని కేసీ కాల్వకు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. రైతుల వినియోగార్థం 650క్యూసెక్కుల నీరు లాకిన్స్‌లా వరకు చేరుతుండగా ఈ నీటిని నిప్పుల వాగుకు మళ్లిస్తున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 15 వరకు కేసీ కాల్వకు సాగునీటి సరఫరా కొనసాగే అవకాశాలున్నాయని ఆయన తెలిపారు.

అన్నప్రసాద వితరణకు రూ.2 లక్ష విరాళం



దాతను సత్కరిస్తున్న పర్యవేక్షకులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న అన్నప్రసాద వితరణకు పలువురు భక్తులు రూ.2 లక్షల విరాళాన్ని అందించారు. శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన టీ.గజేందర్‌సింగ్ కుటుంబ సమేతంగా రూ.1,00,116 విరాళాన్ని, హైదరాబాద్‌కు చెందిన ఎ.సమత రూ.1,01,116 విరాళాన్ని ఆలయ పర్యవేక్షకులు బి.శ్రీనివాసులుకు అందజేశారు. దాతలకు దేవస్థానం తరఫున స్వామివారి శేషవస్త్రాన్ని, లడ్డూప్రసాదాలను, జ్ఞాపికను అందజేసి సత్కరించారు.



నందికొట్కూర్: మార్కెట్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



పాములపాడులో జాతీయ జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రత్నరాధిక



నెహ్రూనగర్ పాఠశాలలో ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



జూపాడు బంగ్లాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ సూర్యహాన్



కొత్తపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న సూపరింటెండెంట్, ఎంపీపీ, జెడ్పీటీసీలు

మురిసిన మువ్వన్నెల జెండా

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. గణతంత్ర దిన వేడుకలను శుక్రవారం నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలతో పాటు కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచిపెట్టారు. పలు చోట్ల చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు.

నందికొట్కూరు/రూరల్: స్థానిక కోర్టు వద్ద సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని, వ్యవసాయ మార్కెట్ వద్ద శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి, వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఉర్దూ అకాడమి డైరెక్టర్ అబ్దుల్ షుకూర్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో హెచ్ఎం పార్వతి, పోలీసు స్టేషన్‌లో సీఐలు ప్రకాష్‌కుమార్, విజయభాస్కర్, ఎక్సైజ్ శాఖలో సీఐ రమేష్‌రెడ్డి, సబ్‌జైల్‌లో సూపరింటెండెంట్ మల్లయ్య మూడు రంగుల జెండాలను ఆవిష్కరించారు. పలుచోట్ల అంబేడ్కర్, మహాత్మాగాంధీ విగ్రహాలకు, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిషోర్, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ షేక్ రహత్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, రబ్బానీ, కౌన్సిలర్లు పాల్గొన్నారు. అలాగే తహసీల్దార్ రాజశేఖర్‌బాబు, ఎంపీడీఓ శోభారాణి తమ కార్యాలయాల్లో జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పగిద్యాల: గణతంత్ర వేడుకలను ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ వెంకటరమణ, తహసీల్దార్ ఆఫీస్ వద్ద తహసీల్దార్ భారతి, ఎంఈఓ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ పుల్యాల దివ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓలు సుభాన్, మురళీమోహన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ మురళి, సర్పంచ్ పెరుమాళ్ల శేషన్న, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ పుల్యాల నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడుతూరు మండలంలో..

మిడుతూరు: స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణంలో గాంధీజీ విగ్రహానికి ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి, ఎస్ఐ జగన్ మోహన్ వారి కార్యాలయాల్లో మూడు రంగుల జెండాను ఆవిష్కరించారు.

జూపాడుబంగ్లా మండలంలో..

జూపాడుబంగ్లా: తహసీల్దారు పుల్లయ్యయాదవ్, ఎంపీడీఓ సూర్యహాన్ తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల వద్ద గణతంత్ర దిన వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ సువర్ణమ్మ, ఈఓపీఆర్డీ మధుమోహనచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లి మండలంలో..

కొత్తపల్లి: మండల వ్యాప్తంగా గణతంత్ర దిన వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ సుబ్రమణ్యం, ఎంపీపీ కుసుమలత, జెడ్పీటీసీ సోమల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ మాబీనాబేగం, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి గణతంత్ర వేడుకలు నిర్వహించుకున్నారు. ఎమ్మార్సీ వద్ద ఎంఈఓలు శ్రీరాములు, ఇనాయతుల్లా, పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం సుబ్బారెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు.

పాములపాడు మండలంలో..

పాములపాడు: తహసీల్దార్ రత్నరాధిక, ఎంపీడీఓ గోపీకృష్ణ, ఎస్ఐ అశోక్ వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. డాక్టర్ బీఆర్‌అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రామలింగేశ్వరరెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు. పాఠశాలల్లో జాతీయ జెండా గీతాలు, దేశ భక్తి గీతాలను విద్యార్థులు ఆలపించారు. క్రీడా పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేడుకల్లో ఎంపీపీ తొగురు సరోజినీ వర్ధినియ పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయం వద్ద జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎంపీడీఓ గోపీకృష్ణ



మిడుతూరులో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎంపీపీ మల్లు వెంకటేశ్వరమ్మ, ఎంపీడీఓ జీఎన్ఎస్‌రెడ్డి



నందికొట్కూర్ కోర్టు వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి



నందికొట్కూర్ మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి



నందికొట్కూర్‌లో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రాజశేఖర్‌బాబు



ఎంపీడీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరిస్తున్న అధికారులు



పగిద్యాలలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ వెంకటరమణ

వాడవాడలా గణతంత్ర వేడుకలు

ఆత్మకూరు: గణతంత్ర దిన వేడుకలను శుక్రవారం వాడవాడలా ఘనంగా నిర్వహించుకున్నారు. ఆత్మకూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు నయ్యూబ్ మీర్, మండల అధ్యక్షుడు రాజమోహన్‌రెడ్డి, ఆర్డీఓ కార్యాలయం, సైనికుల కార్యాలయం, జోహ వైద్యశాల ఆర్డీఓ మిరియాల దాస్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఉమాదేవి, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎంపీడీఓ మోహన్‌కుమార్, డీఎస్పీ కార్యాలయం వద్ద డీఎస్పీ శ్రీనివాసరావు యాదవ్, పోలీసు సర్కిల్ కార్యాలయం వద్ద సీఐ నాగభూషణం యాదవ్, పోలీస్ స్టేషన్‌వద్ద ఎస్ఐ కృష్ణమూర్తి, ఎక్సైజ్ కార్యాలయం వద్ద సీఐ నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద డీఈ శ్రీనివాసులు, ఆర్టీసీ డిపో వద్ద డీఎం మహేంద్రుడు, ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్మన్ ఆసియా మారుఫ్, మార్కెట్ యార్డు వద్ద చైర్మన్ బాలస్వామి యాదవ్ జాతీయ జెండాలను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల వద్ద గణతంత్ర దిన వేడుకలు నిర్వహించుకున్నారు. పలు పాఠశాలల వద్ద విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నారు.

శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో..

శ్రీశైలంటెంపుల్: స్థానిక శ్రీశైల దేవస్థానం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవస్థాన పరిపాలన భవనం ప్రాంగాణంలో జాతీయ పతాకాన్ని ఈఓ డి.పెద్దిరాజు ఆవిష్కరించారు. అర్చకులు, వేదపండితులు మహాగణపతిపూజ జరిపి జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



ఆత్మకూరు మున్సిపల్ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ ఆసియా మారుఫ్

శ్రీశైలం ప్రాజెక్ట్‌లో..

శ్రీశైలంప్రాజెక్ట్: గణతంత్ర వేడుకలను శ్రీశైలంప్రాజెక్ట్ కాలనీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పీఓ రవీంద్రారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏపీఓ ఎ.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ రాజేంద్రసింగ్, డ్యాం ఎస్ఈ శ్రీరామచంద్రమూర్తి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బుచ్చయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ, హైస్కూల్ హెచ్ఎం ఈశ్వరమ్మబాయిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మహానంది దేవస్థానంలో..

మహానంది: గణతంత్ర దినోత్సవం సందర్భంగా మహానంది మండలంలో వేడుకలు వైభవంగా నిర్వహించారు. మహానంది దేవస్థానం కార్యాలయంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ కొమ్మా మహేశ్వరరెడ్డి, ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది జెండాను ఆవిష్కరించారు. మహానంది మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని,



జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ నారాయణ

ఎంపీడీఓ శివనాగజ్యోతి, తహసీల్దార్ కార్యాలయంలో జనార్దన్ శెట్టి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగేంద్ర ప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. బండిఆత్మకూరు . ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి జెండాను ఆవిష్కరించారు.

మండలంలో

వెలుగోడు: మండలంలో గణతంత్ర దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ నారాయణరెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ షేక్ అమానుల్లా, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వెంకటనాగప్రసాద్, పంచాయతీ కార్యాలయంలో ఈఓ హరిలీలా, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ పవన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఘనంగా గణతంత్ర వేడుకలు

శ్రీశైలం: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం చరిత్ర, సంస్కృతి, పురావస్తు శాస్త్ర పీఠం శ్రీశైలం ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవాన్ని పీఠాధిపతి డాక్టర్ మునుగు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.

అలరించిన నృత్యప్రదర్శన



సంప్రదాయ నృత్యప్రదర్శనలో కళాకారులు

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆలయ దక్షిణమాడవీధిలోని నిత్యకళావేదికపై హైదరాబాద్‌కు చెందిన రజనిమై చక్కిలం వారిచే నిర్వహించిన సంప్రదాయ నృత్యప్రదర్శన పలువురు భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో మూషిక వాహన, విఘ్నరాజం భజే, గణవదన, శివ తాండవం తదితర గీతాలకు ప్రణవి, మోక్ష, వేద, ఊశ్విక తదితరులు నృత్యాలను ప్రదర్శించారు. అలాగే రెండో కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌కు చెందిన జె.వి.రాజేష్, బృందం వినాయకౌత్వం , నమఃశివాయతే, భో..శంభో, అఖిలాండేశ్వరి తదితర గీతాలకు భవిక, వర్షిత, శ్రీనిఖ, శ్రీసమీక్ష, దీక్షిత, బ్రహ్మణిసాయి, అపూర్వగౌడ్, క్షేత్రసాగర్, రాధ, కవిత, సరోజ తదితరులు నృత్యాలనను ప్రదర్శించారు.

30 లీటర్ల నాటుసారా స్వాధీనం



నాటుసారా స్థావరాలను ధ్వంసం చేస్తున్న పోలీసులు

నందికొట్కూరు రూరల్: మండల పరిధిలోని కోళ్లబావాపురం గ్రామం వద్ద నాటుసారా స్థావరాలపై శుక్రవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. ఎస్ఐ నాగార్జున తెలిపిన వివరాలు.. కొందరు నాటుసారా తయారు చేస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, 2,600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసి, ఓ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.



ఆర్డీఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న ఆర్డీఓ దాసు



శ్రీశైలంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆలయ ఈఓ డి.పెద్దిరాజు



అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఐటీడీఏ పీఓ రవీంద్రారెడ్డి



మహానంది దేవస్థానం కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఈఓ, చైర్మన్

వైఎస్సార్‌సీపీ విజయానికి పని చేయాలి

● శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

నందికొట్కూరు: వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని శాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సూచించారు. శుక్రవారం ఆయన మార్కెట్ యార్డులో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నాయకుల ప్రలోభాలకు లొంగవద్దన్నారు. ఓటుతో వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. పాములపాడు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు రామలింగేశ్వరరెడ్డి, నాయకులు నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డిని మర్యాద పూర్వకంగా వాడాల సీనియర్ నాయకులు శీలారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భువనేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, రాంబాబు, సర్వేశ్వరరెడ్డి, చంద్రశేఖర్, మిట్టకందాల సర్పంచు నారాయణ, తదితరులు కలిశారు.



వాడాల గ్రామ నాయకులతో మాట్లాడుతున్న బైరెడ్డి సిద్ధార్థరెడ్డి

మహానందీశ్వర దంపతులకు పల్లకీసేవ

మహానంది: మహానంది క్షేత్రంలో కొలువైన కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామి వార్లకు శుక్రవారం రాత్రి పల్లకీసేవ వైభవంగా జరిగింది. ఈఓ కాపు చంద్రశేఖరరెడ్డి ఆధ్వర్యంలో వేదపండితులు రవిశంకర అవధాని, నాగేశ్వరశర్మ, హనుమంతశర్మ, అర్చకులు ముందుగా స్థానిక అలంకార మండపంలో మహానందీశ్వర స్వామి ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. స్వామి, అమ్మవార్లను పల్లకీలో కొలువు చేసి గణపతిపూజ, హారతిపూజలు, అలంకార పూజలు, బలిహరణ నిర్వహించారు. ఆలయ ప్రాకారాల్లో ఉత్సవం వైభవంగా జరిగింది. పలు ప్రాంతాలకు చెందిన భక్తులు పల్లకీని మోస్తూ భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకున్నారు.



మహానందీశ్వరస్వామి వారికి పల్లకీసేవ దృశ్యం